www.digital.keratam.in




# భారతదేశ తొలి ప్రధానికి ఎడవల్లి ఘన నివాళి

**శామ్, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తీలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో దేశ తొలిప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా ఎడవల్లి నెహ్రూ చిత్రపటంకి పూలమాల వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమములో ఎడవల్లి మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని,భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు, పండిత్ జిగా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు చరిత్రకారుడు కూడా. భారత రాజకీయాలలో శక్తివంతమైన నెహ్రూ-గాంధీ కుటుంబానికి ఈయనే ములపురుషుడు, భారతదేశానికి ప్రప్రథమ ప్రధానిగా పని చేసిన జవహర్ లాల్ నెహ్రూ దేశాన్ని బ్రిటిష్ కబందహస్తలు నుంచి విడిపించేలా కీలకపాత్ర పోషించారు. మహాత్మ గాంధీతో ఏర్పడిన పరిచయం ఆయనను దేశ స్వాతంత్ర్య ఉద్యమలలోకి దిగెల చూసింది, తన తీరుగుబాటు చర్యలతో ఆయన జైలు పలు కావాల్సి వచ్చింది ఉద్యమ కాలంలో బ్రిటిష్ వారు ఆయనను జైలు పలు చేసిన,నిర్బంధాలకు గురి చేసిన నిరాశ చెందకుండా దేశ వ్యాప్తంగా ర్యాలీలు చేపట్టి 1947 లో తెల్లవారి పాలన అంతమయ్యేలా కృషి సల్పారు దేశ స్వాతంత్ర్యనంతరం 1947 లో ప్రధానిగా ఎన్నికై 1964 లో మరణించేంత వరకు ఆ పదలో కొనసాగరారు,స్వాతంత్ర్యద్యమ సమయంలో ఆయన తొమ్మిది సార్లు జైలు పాలయ్యారు దేశానికి మూడో ప్రధానిగా పని చేసిన ఇందిరాగాంధీ ఆయన కుమార్తె,జులై 6 1946 నాడు జాతీయ కాంగ్రెస్ పార్టీకి నాలుగోసారి అధ్యక్షుడయ్యారు మళ్ళీ 1951 నుంచి 1954 వరకు మరో మూడు సార్లు అధ్యక్షుడైనరు 1947 దేశ ప్రధానమంత్రి అయి 17ఏళ్ళపాటు ఆ పదవిలో కొనసాగరారు.1923లో అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి అయ్యారు,1929 భారత జాతీయ కాంగ్రెస్ లాహెూర్ సమావేశాలకు నెహ్రూ అధ్యక్షత వహించారు ఆ సమావేశంలో ఆయన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పూర్ణ స్వాతంత్ర్యఉద్యమాన్ని ప్రారంభించారు,1920 ఉత్తర ప్రదేశ్ లోని ప్రతాప్ ఘడ్ జిల్లాలో తొలి సరిగా రైతు యాత్రను చేపట్టారు ఇలా దేశం కోసం నెహ్రూ అనేక సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చారని టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకాల రంగరావు,లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథొటి పాల్, ఐఎన్టీయూసీ నాయకులు జెలీల్,లక్ష్మిదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,సినియర్ కాంగ్రెస్ నాయకులు వేలేటి వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, గడ్డిగుట్ట నరేష్, రామూర్తి, ఫైజుద్దీన్, అజరయ్య, సద్దాం హుస్సేన్,అజహర్,జక్కుల శ్రీనివాస్, పంచాల నాగభూషణం, భూక్య శ్రీనివాస్, దినేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భారత పౌరులు

- ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలి
- ప్రముఖ న్యాయవాది, దిశా మెంబర్ మల్లెల ఉషారాణి
- సెంట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతోత్సవాలు
- ఆటల పోటీలు, పాటలు, డాన్సులతో అలరించిన చిన్నారులు
- విజేతలకు బహుమతులు అందజేసిన మల్లెల ఉషారాణి



**శామ్, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

నేటి బాలలే రేపటి భారత పౌరులని, ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రులు గర్వించే విధంగా మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ న్యాయవాది, దిశా మెంబర్ మల్లెల ఉషారాణి అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని సెంట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు భారతదేశ ప్రప్రదమ ప్రధానమంత్రి పండిట్ జోహార్ లాల్ నెహ్రూ జయంతోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, దిశా మెంబర్ మల్లెల ఉషారాణి, ఏఈ మున్సిపల్ ఏఈ దుర్గం రాము, మేనేజర్ ఆఫ్ సెంట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఫాదర్ ఫిలిప్ ఆనంద్, ప్రిన్సిపల్ సెంట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సిస్టర్ జాస్మిన్ జాన్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి ప్రముఖ న్యాయవాది, దిశా మెంబర్ మల్లెల ఉషారాణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, మీరంతా కూడా చక్కగా చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకుని భావిభారత పౌరులుగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మాటలను విని చక్కగా చదువుకున్నట్లయితే పెద్ద పెద్ద పోస్టులలో ఉండి తల్లిదండ్రులకు పేరు తేవాలని తెలిపారు. సొసైటీలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు, పాటలు, డాన్సుల పోటీలను నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. బ్లూ రెడ్ గ్రీన్ ఎల్లో గ్రూపుల వారీగా ఛాంపియన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.





## టెన్త్, ఇంటర్ పరీక్ష

# ఫీజు పేరుతో నిలువు దోపిడీ..

- ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లు,కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రతీ ఏడాది అకాడమిక్ ఫీజులను ఎడాపెడా పెంచుతున్నారని,అధికారులు పట్టించుకోక పోవడంతో విద్యార్థుల తల్లితండ్రులు నిలువు దోపిడీకి గురవుతున్నారని మండిపడ్డారు. పది,ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు విషయంలో ఇదే పద్ధతి అవలంభిస్తున్నారని వివరించారు.. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులకు మించి అదనంగా వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యడని ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవానికి పదో తరగతి పరీక్ష ఫీజును రూ.125గా ప్రభుత్వం నిర్ణయించిందని కానీ కొన్ని ప్రైవేటు పాఠశాలలు రూ.1000, మరికొన్ని రూ.1500,2000 తీసుకురావాలని ఒత్తిడికి గురి చేస్తున్నారని, అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజ్ ప్రభుత్వం రూ.100 నిర్ణయించగా రూ.1500 పైన వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రైవేటు విద్యాసంస్థల వారు ఇచ్చే ముడుపులకు కక్కుర్తి పడిన అధికారులు వాటిపై పర్యవేక్షణ చేయడం లేదని విమర్శించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేటు విద్యాసంస్థల ఫీజ్ దోపిడీని అరికట్టాలని లేనియెడల ప్రైవేటు విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఏకం చేసి చేసి పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్,నాగుల రవికుమార్, చెనిగరపు నిరంజన్, బాపనపల్లి కళ్యాణ్, కమలి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు



## నూతన వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ

**శామ్, నవంబర్14(కెరటం ప్రతినిధి)**

నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా కొత్త మేడిపల్లి గ్రామం, ఏన్కూరు మండలం నందు ఖమ్మం జూనియర్ కళాశాల అధ్యాపకురాలు విజయ లక్ష్మీ, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ డి.ఈ నవ్యజోతి, కొత్తగూడెం రెయిన్బో ఫ్లెక్స్ ప్రింటింగ్ లక్ష్మణ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ దండా లింగయ్య, అంగన్వాడీ పిల్లలకు బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు నూతన వస్త్రాలు, పౌష్టికాహారం, పండ్లు, బిస్కెట్లు, గ్రామ ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.సాయి, బి.గణేష్, కె.శివ పాల్గొనటం జరిగింది.

